https://vijayamdaily.com
విజయం
పేజీలు : 6
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
ఆదివారం/డిసెంబర్/25/2022
https://vijayamdaily.com



# క్రిస్మస్ కోసం.. భారీ ఏర్పాట్లు

-అలంకరణతో కళకళలాడుతున్న చర్చిలు
-అర్థరాత్రి నుంచే ప్రార్థనలు
-పండుగను ఘనంగా జరుపుకుంటున్న క్రైస్తవులు

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఏసు క్రిస్తూ జన్మించిన రోజుగా డిసెంబర్ 25. ఈ రోజున క్రైస్తవులు క్రిస్మస్ గా, జీసెస్ వేడుకగా పిలుచుకుంటారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ వేడుకలు ఘనంగా జరుగుతాయి. మనదేశంలో కూడా క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకుంటారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఘనంగా క్రిస్మస్ వేడుకలను జరుపుకుంటారు ఆదివారం వచ్చే క్రిస్మస్ పండుగను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా క్రైస్తవులు ఘనంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. అందుకోసం చర్చిలను అందంగా అలంకరించారు. మిరిమిట్లు గొలిపే లైటింగ్స్ తో అలంకరించారు. అర్థరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలతో క్రిస్మస్ వేడుకలను ప్రారంభించుకుంటారు. అర్థరాత్రి 12గంటలకు క్రీస్తూ జన్మదిన కేక్ ను కట్ చేసి వేడుకలు జరుపుకుంటారు. ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. గ్రామాల్లో జీసేస్ పాటలతో ప్రదర్శనలు చేస్తారు. ప్రత్యేక వేడుకలు చేసుకుంటారు. అందుకు గాను క్రైసవులు భారీగా ఏర్పాట్లు చేశారు. అయితే క్రైస్తవులకు ప్రత్యేకంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో పాటు ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు శుభాకాంక్షలుతెలిపారు.

9లో..



# త్వరలో శీనన్న.. పాదయాత్ర..?

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ప్రజాబలం ఉన్న నేత.. పల్లె నుంచి పట్టణం వరకు అందరు గౌరవించే, అరాదించే నాయకుడు.. ఏ పల్లెకు వెల్లిన..ఏ వ్యక్తిని కదిలించిన ఆయన పేరే.. ప్రతి ఊరికి ఆయన సేవా కార్యక్రమాలు ఉంటాయి.. ప్రతి ఆలయానికి ఆయన ధానం ఉంటుంది.. అవసరం ఉందంటే మొదటిగా గుర్తోచ్చే నాయకుడు ఆయనే.. అందుకే ప్రజల గుండెల్లో ఆయన అంతలా నిలిచిపోయారు. ఆయన పేరు గ్రామగ్రామాన మారుమోగుతుంది. ఆయన పేరు తెలియని వారంటే ఎవరు లేరు..? అసలు పేరు కంటే కొసరు పేరే ఎక్కువ మారు మోగుతుంది.. ఆ పేరులో అంత ప్రేమ దాగి ఉంది.. అప్యాయత, అనురాగాలు దాగి ఉన్నాయి.. ఆయనే మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. అలాంటి నాయకుడ్ని అధికార పార్టీ విస్మరించింది.. ఆయన్ను పక్కన పెట్టే ప్రయత్నం చేస్తోంది.

మిగతా 2లో..

-ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర..?
-రెండు నెలల పాటు సుదీర్ఘ పర్యటన..?
-రూట్ మ్యాఫ్ తయారు చేస్తున్నట్లు సమాచారం..?
-జెండా లేకుండా ఏజెండాతోనే పాదయాత్ర..?



# టీఎస్ ఆర్టీసీ పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

-ప్రజా రవాణా వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నాం
-రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
-సంస్థ ఛైర్మన్, ఎండీతో కలిసి నూతన
-సూపర్ లగ్జరీ బస్సులు లాంఛనంగా ప్రారంభం.





(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

టి.ఎస్.ఆర్టీసీ బాగుండాలనే ఆకాంక్షతో రాష్ట్ర పభుత్వం అన్ని విధాలుగా తన వంతు సహకారం అందిసుందని, ఈ మేరకు బడ్జెట్‌లో ప్రణాళిక కింద రూ.1500 కోట్లు, ప్రణాళికేతర కింద మరో రూ.1500 కోట్లు కేటాయించి

మిగతా 2లో..

# బీఆర్ఎస్ పార్టీ వీఆర్ఎస్ తీసుకోవడం ఖాయం

-రైతులను నట్టేట ముంచింది సీఎం కేసీఆర్
-రైతు రుణమాఫీ పేరుతో మాయమాటలు చెప్పింది సీఎం కేసీఆర్
-ఇప్పుడు కల్లాలంటూ రైతులను మరోసారి మోసం చేస్తుండ్రూ
-సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీపై మండిపడిన బీజేపీ నేత శాంతికుమార్



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

బీఆర్ఎస్ పార్టీ ఇక రాబోయే రోజుల్లో వీఆర్ఎస్ ప్రకటించడం ఖాయమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ట్రెజరర్ శాంతి కుమార్ జోస్యం చెప్పారు. ఖమ్మం నగరంలోని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ వాళ్ల పార్టీ పేరు మార్చి దేశ రాజకీయాల్లోకి పోయాడని, కెసిఆర్ లాంటి వాళ్లు ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పట్ల పెద్ద కారణమే ఉంటుందన్నారు.

మిగతా 2లో..

# త్వరలో శీనన్న పాదయాత్ర..?

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

పట్టించుకోకుండా వదిలేస్తోంది.. దీంతో ఆయనకు, ఆయన వర్గీయులకు స్థానికంగా అవమానాలు తప్పడం లేదు.. అందుకే పార్టీ అనుమతి ఉన్నా..?లేకపోయిన ప్రజల్లో తిరుగుతున్నారు. గ్రామగ్రామాన పర్యటిస్తున్నారు.. పరామర్శలు, ఆశీర్వాదాలు, అర్థిక చేయూతనందించడం లాంటి అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కర్ని అప్యాయత పలకరిస్తున్నారు.

ప్రజాబలం ఉన్న నేత.. పల్లె నుంచి పట్టణం వరకు అందరు గౌరవించే, అరాదించే నాయకుడు.. ఏ పల్లెకు వెల్లిన..ఏ వ్యక్తిని కదిలించిన ఆయన పేరే.. ప్రతి ఊరికి ఆయన సేవా కార్యక్రమాలు ఉంటాయి.. ప్రతి ఆలయానికి ఆయన ధానం ఉంటుంది.. అవసరం ఉందంటే మొదటిగా గుర్తొచ్చే నాయకుడు ఆయనే.. అందుకే ప్రజల గుండెల్లో ఆయన అంతలా నిలిచిపోయారు. ఆయన పేరు గ్రామగ్రామాన మారుమోగుతుంది. ఆయన పేరు తెలియని వారంటే ఎవరు లేరు..? అసలు పేరు కంటే కొసరు పేరే ఎక్కువ మారు మోగుతుంది.. ఆ పేరులో అంత ప్రేమ దాగి ఉంది.. అప్యాయత, అనురాగాలు దాగి ఉన్నాయి.. ఆయనే మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. అలాంటి నాయకుడ్ని అధికార పార్టీ విస్మరించింది.. ఆయన్ను పక్కన పెట్టే ప్రయత్నం చేస్తోంది..పట్టించుకోకుండా వదిలేస్తోంది.. దీంతో ఆయనకు, ఆయన వర్గీయులకు స్థానికంగా అవమానాలు తప్పడం లేదు.. అందుకే పార్టీ అనుమతి ఉన్నా..?లేకపోయిన ప్రజల్లో తిరుగుతున్నారు. గ్రామగ్రామాన పర్యటిస్తున్నారు.. పరామర్శలు, ఆశీర్వాదాలు, అర్థిక చేయూతనందించడం లాంటి అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కర్ని అప్యాయత పలకరిస్తున్నారు.

**మరు అడుగు ముందుకు..?**

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజకీయంగా మరో అడుగు ముందుకు వేస్తున్నట్లే కనిపిస్తోంది.. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ఆయన రాజకీయంగా ముందుకు వెళ్లేందుకు, ప్రజలతో కలిసిపోయేందుకు ప్రయత్నం చేస్తున్నరు. అధికార పార్టీ పట్టించుకున్న, పట్టించుకోకపోయిన ఆయన మరో అడుగు ముందుకు వేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.. ఇప్పటికే అందుకు సంబంధించిన అంశాన్ని వారి అనుచరులకు చెప్పినట్లు సమాచారం. జెండా లేకుండానే ఏజెండాతో ముందుకు సాగాలని నిర్ణయించినట్లు సమాచారం.

**పాదయాత్రకు శ్రీకారం..?**

పొంగులేటి పాదయాత్ర చేయనున్నారా..?అతిత్వరలోనే ఆ కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నారా..? ప్రజాలతోనే నడవనున్నారా..? ప్రజల్లోనే తన రాజకీయ భవిష్యత్ ను తెల్చుకునేందుకు సిద్ధమయ్యారా..? అంటే జరుగుతున్న పరిణామాలు నిజమే అంటున్నాయి. శీనన్న అంటే ఖమ్మం జిల్లాలో, రాష్ట్ర రాజకీయాలలో తెలియని వారుండరు... వైయస్సార్ కాంగ్రెస్ ఎంపీగా ఖమ్మం జిల్లా రాజకీయాలలో అడుగు పెట్టిన పొంగులేటి, మారుతున్న రాజకీయ పరిణామల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర సమితి తీర్థం పుచ్చుకున్నారు.. అయితే గత ఎన్నికల నుండి పొంగులేటి రాజకీయ భవిష్యత్ పై కేసిఆర్ సీత కన్నే వేశారు. అప్పటి వరకు టిక్కెట్ వస్తుందని భావించిన పొంగులేటికి అధినేత భారీ షాక్ ఇచ్చారు.. అప్పటి వరకు తెలుగుదేశం పార్టీలో ఉన్న నామా నాగేశ్వరరావును పార్టీలో చేర్చుకుని ఎంపీ టిక్కెట్ ఇచ్చి ఆయన్ను పార్లమెంటరీ పార్టీ నేతగా నియమించడం పొంగులేటికి రుచించలేదు.ఆ తరువాత ఎమ్మెల్సీ, రాజ్యసభ స్థానాలకు కూడా ఆయన పేరును పరిశీలించలేదు. అనేక అవమానాలు తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో చవి చూసిన శీనన్న గత నాలుగేళ్ళుగా అసంతృప్తి గానే ఉన్నారు... అయినా పొంగులేటి శీనన్న మాత్రం ఎక్కడా ప్రజల నుండి దూరం జరగలేదు... తన రాజకీయ భవిష్యత్తుకు బాటలు వేసేది ప్రజలే అనే భావనలో శీనన్న ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రజాక్షేత్రంలోనే గడిపారు... వారి కష్ఠ, సుఖాలలో శుభ, అశుభ కార్యక్రమాలలో ఓ ఇంటి వాడిలా మెలిగిన పొంగులేటి ఇప్పుడు మళ్ళీ తన రాజకీయ వ్యూహాలకు పదును పెడుతున్నరు... ఇన్నాళ్ళు కేసిఆర్ నేతృత్వంలోని తెరాస పార్టీలో కాలం వెళ్లదీసిన ఆయన ఇప్పుడు ఓ దమ్కి ఇవ్వనున్నట్లు తెలుస్తుంది... వచ్చే ఎన్నికలలో తనేంటో నిరూపించేందుకు, మరొక్కసారి ప్రజల మద్దతు కోరేందుకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పయణమవుతున్నట్లు కనిపిస్తోంది.. తెలంగాణ లో ఏర్పడిన రాజకీయ సంక్లిష్ఠతలలో కూడా శీనన్న ఆజ్ఞ కోసం ఇప్పుడు జిల్లాలోని ఆయన అభిమానులు, అనుచరులు ఆసక్తి గా ఎదురు చూస్తూండటంతో అమీ తుమీకి సిద్దమవుతున్నట్లు తెలుస్తుంది... ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాలలో 2 నెలలపాటు పాదయాత్ర చేసేందుకు సర్వం సిద్దమైనట్లు కూడా ఆయన అనునాయులు అభిప్రాయపడుతున్నారు. ఇటు శీనన్న కూడా ఇదే సరైన సమయంగా ప్రతి మండల కేంద్రాన్ని టచ్ చేస్తూ పాదయాత్ర పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం... ఇప్పటికే శీనన్న తన బృందం తో పాటు అంతర్గతంగా నిర్వహించిన సర్వేలో కూడా ప్రజలు ఆయన వైపు ఉన్నారన్న ఉత్సాహయాంజి మరింత రెట్టింపు చేసేందికు పాదయాత్రే కరెక్ట్ అనే అభిప్రాయం రావటంతో ఆ దిశ గానే ఆయన ముందుకు వెళ్తున్నట్లు పక్కా సమాచారం... ఒక వేళ శీనన్న పాదయాత్ర మొదలెడితే ఇటు ఖమ్మం, అటు తెలంగాణ రాజకీయాలలో పెనుమార్పులు సంభవిచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే పొంగులేటి పాదయాత్రకు ప్రభుత్వ అనుమతి ఇస్తుందా అనేది ఇప్పుడు సంశయమే అయినా, పొంగులేటి ఏమాత్రం వెనక్కి తగ్గే ప్రసక్తే లేదంటున్నట్లు, పాదయాత్ర తో ఉమ్మడి జిల్లా చుట్టి రావాల్సిందే నంటూ ఆయన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది... అతికొద్ది రోజులలోనే పాదయాత్ర పై రోడ్ మ్యాప్ ఖరారు కానున్నట్లు సమాచారం.

**కొత్తగూడెం కేంద్రంగా బలనిరూపణ..?**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర ప్రారంభించే అవకాశం ఉన్న నేపథ్యంలో మొదటి భద్రాద్రికొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కేంద్రంగా బలనిరూపన చేసేందుకు యోచన చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఆయన ఏ పార్టీలో ఉన్న కొత్తగూడెం నియోజకవర్గంలో పోటీ చేస్తే బాగుంటుందని పలువురు తన వర్గీయులు చెబుతుండగా ఆయన కూడా ఆ నియోజకవర్గంపై ద్రుష్టి సారించినట్లు తెలుస్తోంది. మరికొంత మంది ఖమ్మం నియోజకవర్గంలో పోటీ చేస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే ఆయన మంత్రిగా పనిచేయాలనే ఆశతో ఉన్నట్లుగా కనిపిస్తోంది. అందులో భాగంగానే అన్ని రకాలుగా కొత్తగూడెం జిల్లా అయితే బాగుంటుందని, అందుకే భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో పాదయాత్ర ప్రారంభించి కొత్తగూడెం స్టేడియంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే పినపాకలో ఒక సభ, సత్తుపల్లిలో ఒక సభ, పాలేరు నియోజకవర్గంలో ఒక సభను ఏర్పాటు చేసి ముగింపు సభను ఖమ్మం నగరంలో నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.. అయితే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాదయాత్ర చేస్తే రాజకీయ పరిణామాలే మారిపోయే అవకాశం ఉంది. చూద్దాం రాబోయే రోజుల్లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎలాంటి నిర్ణయిం తీసుకోబోతున్నారు...? అసలు పాదయాత్ర చేస్తారా..?లేదా..? చేస్తే టీఆర్ఎస్ పార్టీ జెండాతో చేస్తారా..? స్వతంత్రంగా చేస్తారా..? అనే విషయాలను పరిశీలించాల్సి ఉంటుంది..

# టీఎస్ ఆర్టీసీ పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం




(మొదటిపేజీ తరువాయి)

ఆదుకుందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చెప్పారు. ప్రయాణీకుల సౌకర్యార్థం అత్యాధునిక హంగులతో అందుబాటులోకి తీసుకొచ్చిన టి.ఎస్.ఆర్టీసీ కొత్త సూపర్ లగ్జరీ బస్సుల ప్రారంభోత్సవం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై శనివారం ఘనంగా జరిగింది. ఈ కొత్త సూపర్ లగ్జరీ బస్సులను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, సంస్థ ఛైర్మన్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మేనేజింగ్ డైరెక్టర్ ఐపీఎస్ వి.సి.సజ్జనర్ తో కలిసి లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ బస్సుల్లో ప్రయాణికులకు కల్పిస్తున్న సదుపాయాలను ఆయన పరిశీలించారు. సూపర్ లగ్జరీ బస్సు ప్రత్యేకతలను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన 51 బస్సులతో కలిపి దాదాపుగా 760 కి పైగా బస్సులు రాబోయే 3 నెలల కాలంలో అందుబాటులోకి రాబోతున్నాయని తెలిపారు. టి.ఎస్.ఆర్టీసీ పరిరక్షణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో కృషి చేయడం జరుగుతోందన్నారు. ప్రజారవాణా ఆర్టీసీ తోనే సాధ్యం, ప్రగతి రథాలు ఆర్టీసీ తోనే సాధ్యం అని కెసిఆర్ నమ్మి కృషి చేస్తున్నారు అని పువ్వాడ తెలిపారు. కరోనా కాలంలో ఆర్టీసీ ఇబ్బందులను ఎదుర్కోందని, ఆ సమయంలో దాదాపు 1800 కోట్ల నుంచి 2 వేల కోట్ల వరకు ఆదాయం కోల్పోయిందని వివరించారు. ప్రస్తుతం రవాణా రంగంలో నెలకొన్న పోటీని తట్టుకుని ముందుకు వెళ్లడంలో యాజమాన్యం అనేక ప్రయత్నాలు చేస్తోందని ఆయన కితాబు ఇచ్చారు. ఎం.డి గా వి.సి.సజ్జనర్ బాధ్యతలు చేపట్టిన తరువాత సంస్థను అభ్యున్నతి వైపుగా తీసుకెళ్లేందుకు పలు ఛాలెంజ్‌లను చేపట్టి వ్యూహాత్మక కార్యచరణతో ముందుకెళ్లూ ఆదాయ పెంపు కోసం తన వంతు ప్రయత్నం చేయడం అభినందనీయమన్నారు. వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గించుకుని ప్రజా రవాణా రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. ఎలక్ట్రిక్ బస్సులు కూడా త్వరలో రాబోతున్నాయని, కొత్త బస్సులు రావడంతో మొత్తం 10వేల బస్సులతో నాటి రోజులు మళ్లీ పునరావృత్తం కాబోతుందన్నారు. ఈ ప్రారంభోత్సవంలో చీఫ్ ఆపరేటింగ్ అధికారి డా.రవిందర్, రవాణా శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధా ప్రకాశ్ తో పాటు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, వినోద్, పురుషోత్తం, యాదగిరి, వెంకటేశ్వర్లు, చీఫ్ మేనేజర్(ఎఫ్అండ్ఎ) పుష్ప కుమారి, చీఫ్ పర్సనల్ మేనేజర్ కృష్ణకాంత్, సి.ఎం.ఇ రఘునాథ రావు, సి.టి.ఎం.(ఎంఅండ్ సి) విజయ కుమార్, సి.టి.ఎం. జీవన్ ప్రసాద్, అశోక్ లేలాండ్ హెడ్ మోహన్ కె, ఎం.జి ఆటోమోటివ్స్ (బస్ అండ్ కోచ్) ఎం.డి అనిల్ ఎం కామత్, తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ వీఆర్ఎస్ తీసుకోవడం ఖాయం

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్ర సమితి పనైపోయిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల వచ్చే ఎన్నికల్లో నిలదిస్తారని, ఏదో కొత్త మార్పు తీసుకురాకపోతే ప్రజలు తరిమికోడతారనే ఆలోచనతో సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పేరుతో ప్రజలను మరోసారి మోసం చేసేందుకు వాళ్ల పార్టీ పేరులో టిఆర్ఎస్ తీసి బిఆర్ఎస్ పెట్టారని అన్నారు. తెలంగాణ సెంటిమెంట్ నడవకపోయే అవకాశం ఉండటం వల్ల ఓట్లు రావని గ్రహించిన కేసీఆర్, జై తెలంగాణ తీసి జై భారత్ అంటూ కొత్త డ్రామాకు తెరలేపారని శాంతికుమార్ ఆరోపించారు. రైతుల కోసం, కల్లాల కోసం అంటూ సీఎం కేసీఆర్ కొత్త పల్లవి అందుకున్నాడని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ చేస్తానని ఎన్నికల్లో హామినిచ్చి ఇప్పటి వరకు అమలు చేయకపోగా, ఆ అంశాన్ని పక్కకు తప్పించేందుకు కల్లాల కథ ముందుకు తీసుకోచ్చాడని ఆరోపించారు. ఇప్పుడు ఏ కల్లాల్లో పంట ఉందో చూపిస్తారా.? అని ప్రశ్నించారు. ఇప్పటికే రైతులు వరి పంటను కోసి రాష్ట్ర ప్రభుత్వం కొనకపోవడం వల్ల ప్రైవేట్ వ్యాపారులకు విక్రయాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వం స్పష్టంగా చెప్పిందని ధాన్యం కొనుగోలుకు సంబంధించిన అన్ని ప్రక్రీయలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించడం జరిగిందన్నారు. అయినప్పటికి బీజేపీని ప్రజల్లో బద్నాం చేసేందుకు కొత్త డ్రామాకు తెరలేపిన సీఎం కేసీఆర్ ఇక నీ మాటలు గారడి ప్రజల ముందు నడవదని అన్నారు. బండి సంజయ్ పాదయాత్రకు వస్తున్న స్పందన టిఆర్ఎస్ పార్టీ జీర్ణించుకోలేక పోతుందని, తను ఎదుర్కోవాల్సి జాతీయ పార్టీతో కాబట్టి టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా మార్చాడని ఆరోపించారు. కేసీఆర్ ను ఢిల్లీ లో కనీసం పలకరించిన వారు కూడా లేరని, జిల్లా కేంద్రాల్లో రైతుల ధర్నా లో కార్యకర్తలు కరువయ్యారని అన్నారు. మీరు రైతుల గురించి ధర్నా చేస్తున్నారంటే ఎవరు నమ్మడం లేదని, సమయానికి ప్రతి రైతు కు రెండువేలు ఇస్తుంది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమేనని అన్నారు. ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ కి ఆరు వేల కోట్లు మంజూరు చేసింది బిజెపి పార్టీ అని, బిజెపి పార్టీ కార్యకర్తల పార్టీ, రైతుల పార్టీ అని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ కుటుంబం కోసం పనిచేసే పార్టీ అని, అవినీతి చేయకపోతే బతుకు లేని పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని దుయ్యబట్టారు. ఆ పార్టీ కి తట్ట బుట్ట సర్దుకునే సమయం దగ్గరకి వచ్చిందని, బిజెపి కి ఖమ్మం జిల్లాలో కూడా మంచి ఆదరణ లభిస్తుందని అన్నారు. బిజెపి వస్తే తప్ప సుపరిపాలన జరగదని ప్రజలు తెలుసుకున్నారని, అందుకే నాయకత్వం కూడా బీజేపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, పార్టీ నాయకులు నున్నా రవి, రవిరాథోడ్ తదితరులు హాజరైయ్యారు.

# సంక్షేమాభివృద్ధి పథకాలే బీఆర్ఎస్ కు శ్రీరామ రక్ష

### – పిండిప్రోలు గ్రామం నుంచి బీఆర్ఎస్ లో చేరిన 20 కుటుంబాలు
### –కండువ కప్పి స్వాగతం పలికిన ఎమ్మెల్సీ తాతామధుసూదన్




(ఖమ్మంప్రతినిధి–విజయంన్యూస్)
సీఎం కేసీఆర్ సారథ్యంలో ప్రజలకు అందించే సంక్షేమాభివృద్ధి పథకాలే బీఆర్ఎస్ కు శ్రీరామ రక్ష అని ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ అన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ స్వగ్రామమైన తిరుమలాయపాలెం మండడలంలోని పిండి ప్రోలు గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన (20) కుటుంబాలు చేరుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాతామధు హాజరై పార్టీలో చేరిన కార్యకర్తలు, నాయకులకు కండువ కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన స్వంత గ్రామం నుండి 20 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జిల్లా పార్టీ అధ్యక్షుడిగా సంతోషించదగ్గ విషయమని తెలిపారు. పాలేరు నియోజకవర్గం లో కేసిఆర్ సహకారంతో ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అదేవిధంగా ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశీస్సులతో ఎమ్మెల్సీగా గెలుపొందిన తాను ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యం అవుతూ తన సొంత గ్రామంలో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు అవకాశం కలిగించిన ఆ మహోన్నతమైన వ్యక్తికి తన గ్రామ ప్రజలు సంపూర్ణ మద్దతు తెలపడం తనకు ఎంతో సంతోషం కలిగిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమాలు అందిస్తూ అందరిని ఆదుకు ంటున్న ఏకైక నాయకుడు కేవలం కేసీఆర్ మాత్రమేనని తెలిపారు రానున్న ఎన్నికల్లో కేసీఆర్ సంక్షేమ పాలనకు మద్దతు తెలుపుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయానికి దోహద పడాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి ఎలాగైతే కేసీఆర్ తో సాధ్యమైందో భవిష్యత్తులో దేశ భవిష్యత్తు సైతం కేసీఆర్ తోనే మారబోతుందనే ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భ ంగా నూతనంగా పార్టీలో చేరిన వివిధ కుటుంబాలకు వారు శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో చామకూరి నాగభూషణం, ఉపేందర్, వెంకటేష్, రవి , శంకర్ , లింగస్వామి, జాన్ కుమార్, రమేష్, నాగార్జున, నాగమణి, ఉపేందర్, వెంకట్, ప్రవీణ్, నరసింహారావు, బాబు బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ బాషబోయిన వీరన్న, డిసిసిబి జిల్లా డైరెక్టర్ చావా వేణు, తిరుమలాయపాలెం పిఏసియస్ వైస్ చైర్మన్ చామకూరి రాజు, పోట్ల శ్రీను, పిండిప్రోలు గ్రామ శాఖ అధ్యక్షులు పరికపల్లి చంద్రశేఖర్, తిరుమలాయపాలెం సోషల్ మీడియా ఉపాధ్యక్షులు దూదిమట్ల శ్రీనివాస్, యూత్ నాయకులు చామకూరి వెంకట్, బిఆర్ఎస్ నాయకులు సిద్దయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నాగన్న సన్మాన సభకు తరలి రండి
# అరుణోదయ నాయకులు



కారేపల్లి డిసెంబర్24 (విజయం న్యూస్): కళారూపాలతో ప్రజాచ్కెతన్యంను తీసుకవచ్చిన అరుణోదయ కళాకారుడు పరకాల నాగన్న సన్మాన సభకు తరలి రావాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా నాయకురాలు వై.జానకి అన్నారు. ఈనెల 26న ఖమ్మంలో నిర్వహించే సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పరకాల నాగన్న సన్మాన సభ ను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం పేరుపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వై.జానకి మాట్లాడుతూ నాగన్న ఉత్తేజపూరిత కళాలతో ప్రజా సమస్యలపై తిరుగుబాటు, సమాజాన్ని మేల్కనే విధంగా ఉంటాయన్నారు. నాగన్న పాటకు పట్టాభిషేకం సభకు తరలిరావాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కంచర్ల శ్రీనివాసరెడ్డి, నాయకులు అలెం గురవయ్య, చంద్రయ్య, బ్కెరుమళ్ల లక్ష్మయ్య, నాగేశ్వరరావు, వెంకన్న, అలెం సుగుణ, మంగమ్మ, కోటమ్మ స్వరూప, సుజాత పాల్గొన్నారు.

## భక్త రామదాస్ క్షేత్రంలో 26న అరుణోదయ నాగన్న పోరు పాట
### – జయప్రదం చేయాలని పిలుపునిచ్చిన నాగన్న మిత్రులు

(ఖమ్మంప్రతినిధి–విజయంన్యూస్)
ఖమ్మం నగరంలో ఈనెల 26న భక్త రామదాసు కళాక్షేత్రంలో అరుణోదయ నాగన్న పోరు పాట జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు . విప్లవ సంస్కృత ఉద్యమంలో సుదీర్ఘకాలంగా దాదాపు 48 సంవత్సరాలు తన పాట ద్వారా ప్రజల్ని చైతన్యం చేస్తూ ప్రజా ఉద్యమాలకు అండగా ఉంటూ నిస్వార్ధ జీవితాన్ని గడుపుతున్న అరుణోదయ నాగన్న పోరు పాటను సమీక్షించుకుందాం ! సన్మానించుకుందాం ! అనే కార్యక్రమాన్ని నాగన్న మిత్రులుగా నిర్వహిస్తున్నారని తెలిపారు. శనివారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రజా విప్లవ కవులు లోక కవి అందెశ్రీ, జయరాజు ( ప్రకృతి కవి ), విమలక్క(అరుణోదయ), డాక్టర్ ఖాసిం, ఏనునూరు రవీందర్, జిలకర శ్రీనివాస్, డాక్టర్ సీతారాం, మచ్చ దేవేందర్ (ద్రావిడ బహుజన), దాస్, అరుణోదయాలతో పాటు ప్రజా కళాకారులు యేచన సాయి చందు, సాకి, వరంగల్ శ్రీనివాస్, ఏపూరి సోమన్న తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. కావున ఈ కార్యక్రమాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విప్లవ సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పర్శ కాకి భాస్కర్, అడ్వకేట్ బి. తిరుమలరావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు టి. వేణు, వి.వెంకటేశ్వర్లు, పి. వసంతరావు, బానోతు కిషన్ తదితరులు పాల్గొన్నారు.







## ప్రశ్నించటం మరచిపోతే బానిస బ్రతకే
### – ప్రజా చైతన్య యాత్ర ముగింపు సభలో ప్రముఖ జర్నలిస్ట్ అనంచిన్ని




(ఖమ్మంప్రతినిధి–విజయంన్యూస్)
ప్రశ్నించటం మరచిపోతే బానిసల్లాగా బ్రతకాల్సి ఉంటుందని, బానిసలుగా బతుకుతారో, అంబేద్కర్ ఊహించిన భారతీయ పౌరులుగా స్వేచ్ఛగా బతుకుతారో తేల్చుకోవల్సిన తరుణం వచ్చిందని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం (టిజేఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ పరిశోధన పాత్రికేయులు అనంచిన్ని వెంకటేశ్వరరావు అన్నారు. ఈ ప్రజా చైతన్యయాత్ర ఖమ్మం జిల్లాలో సమాచార హక్కు ప్రచార వేదిక ఆధ్వర్వంలో 45 రోజులపాటు కోయిన్ని వెంకన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అనంచిన్ని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... పరుగు వేగంలో మాత్రమే సెకను విలువ తెలుస్తోందని, ఆర్టీఐ సేవా సంస్థలను మొగ్గలో తుంచేయాలనే ప్రయత్నాలు అనేకం జరిగాయని, గ్రామస్థాయిలో కక్షలు ఎక్కవగా ఉంటాయని, గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం విషయంలో సంస్థ చేసిన, చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లాలో 45 రోజుల పాటి జరిగిన ఈ ప్రజా చైతన్యయాత్రలో పదిజిల్లాలకు చెందిన సూరన్న, శాంతకుమార్, వెంకటేశం, సుజాత సుకుమార్, పెదమ్మ విజయశ్రీను, కుమారి, స్వప్న, నరేంద్ర, సంజీవరావు మరియమ్మ, నిర్మల, శతక కృష్ణరావు, గోపయ్య ఇరవై ఆరుసరు ఆర్.టి.ఏ కార్యకర్తలతో పాటు రాఘవులు, పాల్వంచ రామారావు, జి.రామనాథం తదితరులు అతిథులుగా పాల్గొని అభినందనలు తెలిపారు. ప్రముఖ సేవాతత్పరుడు అన్నం శ్రీనివాస రావు శాలువాలతో సన్మానించారు.౼ా పేదల ఇళ్ళు క్రీడా ప్రాంగణాలా..? ఖమ్మం జిల్లా తల్లాడ మండలం శనివారం కేశవాపురం గ్రామంలో రాజకీయ ఎత్తుగడల్లో భాగంగా స్థానిక అధికారపార్టీ నాయకుల అండదండలు వత్తిళ్లతో ఆరుగాలం నుండీ నివసిస్తున్న నిరుపేద చాకలి మహిళల గుడిసెలు ఇండ్లు,షెడ్లు కూల్చి వేశారని, ఉన్న కొద్దిపాటి స్థలాలు ఆక్రమించుకుని పంచాయతీలో నమోదైన పేర్లు తొలగించి, క్రీడా ప్రాంగణం సాకుతో ఆక్రమించడం పట్ల స్థానిక ఎన్జీఓ 'మా రత్నమ్మ స్వచ్ఛంద సేవా సొసైటీ అధ్యక్షులు ఇశ్నపల్లి శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. ఈ పిర్యాదు సేకరణ కార్యక్రమంలో చార్ మార్ శంకర్ (కోయిన్ని వెంకన్న), రాజకీయ విశ్లేషకులు అనంచిన్ని వెంకటేశ్వరావు, సామాజిక కార్యకర్త పాల్వంచ రామారావు, డాక్టర్ జి యస్ ఆర్ ఆంజనేయులు, బీ.వీ. రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉత్తమ ఉద్యోగి పురస్కార గ్రహీతలకు సహోద్యోగుల కాంట్రాక్ట్ కార్మికుల ఆత్మీయ సత్కారం



మణుగూరు రూరల్ డిసెంబర్ 24 (విజయం న్యూస్)

సింగరేణి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భద్రాద్రి స్టేడియంలో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఉత్తమ ఉద్యోగులుగా పురస్కారాన్ని అందుకున్న కొండాపురం సిఎస్ పి లో పనిచేస్తున్న పి వేణుగోపాల్ ఇంజనీర్ డి వెంకటేశ్వర్లు (మెకానికల్ ఫోర్ మెన్) లను శనివారం ఉదయం కొండాపురం సిఎస్ పి ఆవరణలో సహోద్యోగులు కాంట్రాక్ట్ కార్మికులు శాలువా మిఠాయిలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు సి ఎస్ పి ఇన్ ఛార్జ్ ఎస్ సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ఉత్తమ బొగ్గు రవాణా పనిలో అంకితభావంతో సి ఎస్ పి ఉద్యోగుల, కాంట్రాక్ట్ కార్మికుల సమిష్టి కృషి ఫలితమే ఇరువురు ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగుల పురస్కారం లభించిందని దీంతో సిఎస్ పి ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు అందరిపై బాధ్యత మరింత పెరిగిందని రక్షణ సూత్రాలు పాటిస్తూ యాజమాన్యం నిర్దేశించిన బొగ్గు రవాణా లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆయన కోరారు, సింగరేణి యాజమాన్యంతో పాటు సహోద్యోగుల ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం పొందటం సంతోషంగా ఉందని సన్మాన గ్రహీతలు తమ అనుభూతిని ప్రకటించారు, ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు రామకృష్ణ, శ్రీనివాస్, పర్యవేక్షకులు,ఉద్యోగులు కార్మిక సంఘాల నాయకులు బి అజిత్, సందీప్, ఎస్ రామారావు,యం వెంకట్రావు, కే రాజబాబు, ఎన్ ముత్యం ,పి శ్రీనివాసరావు ,ఎం వెంకటేశ్వర్లు, జి శ్రీనివాసరావు, బి మోహన్ రెడ్డి, బీ వీ వీ సత్యనారాయణ, శ్రీధర్, నరసింహారావు, నాగరాజు కాంట్రాక్ట్ కార్మికులు తోడేటి వీరభద్రం, వి జానయ్య, రఘుపతి,వెంకటేశ్వర్లు, అరుణ ,శ్రీలత ,రమణ ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలో జయప్రదానికి కార్మిక వర్గం కవాతు

-ప్రజా హక్కుల పరిరక్షణకై 29న జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

- సిఐటియు అఖిలభారత ఉపాధ్యక్షులు ఎం. సాయిబాబు పిలుపు

(ఖమ్మం-విజయంన్యూస్)




ఖమ్మం నగరంలో జరుగుతున్న వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభల సందర్భంగా 29న సాయంత్రం 4 గంటలకు ఎస్ ఆర్ అండ్ బి జి యన్ ఆర్ కళాశాల గ్రౌండ్ లో జరుగు భారీ బహిరంగ సభను, బహిరంగ సభ సందర్భంగా జరుగు రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు శిక్షణా కార్యక్రమాన్ని సిఐటియూ 3 టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనైనది. ఈ శిక్షణా కార్యక్రమాన్ని సిఐటియు అఖిలభారత ఉపాధ్యక్షులు ఎం. సాయిబాబు ప్రారంభించారు. ఈ సందర్భ ంగా ఎం. సాయిబాబా మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు, కార్మిక వర్గం ఇతర అన్ని వర్గాలను కలుపుకొని ఐక్య పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నేడు వ్యవసాయ చట్టాలు తీసుకొచ్చి మొత్తం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేసే నిర్ణయాలు చేసిందన్నారు. రైతాంగం ఇతర అన్ని వర్గాల సహకారంతో పెద్ద ఎత్తున సమస్యల పోరాటం నిర్వహించిన ఫలితంగా ఈ చట్టాలను వెనక్కి కొట్టగలిగిందన్నారు. మరోపక్క కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ గా మార్చి కార్పొరేట్ అనుకూల చట్టాలను ముందుకు తీసుకు వచ్చిందన్నారు. అదేవిధంగా ఆర్థిక వ్యవస్థలో తీవ్ర ద్రవ్యోల్బణం, అసమానతల పెరుగుదల, నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదల, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం, ప్రజాసేవల రంగాన్ని ప్రైవేటుపరం చేయడం, ఉద్యోగ అవకాశాలు తగ్గిపోవడం వంటి అనేక సెక్షన్ల ప్రజల ఇబ్బందులను బిజెపి ప్రభుత్వం తీవ్రతరం చేసిందన్నారు. మరోపక్క మతోన్మాద చర్యలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య మతం పేరుతో విభజన పెరిగే చర్యలను చేపడుతుందన్నారు. సి ఏ ఏ, ఎన్ పి ఆర్, యన్ ఆర్ సి వంటి చట్టాలను ముందుకు తీసుకు వచ్చిందన్నారు. స్వతంత్ర సంస్థలైన సిబిఐ, సిఐడి, ఎలక్షన్ కమిషన్, జ్యుడీషియల్ మొదలగు కార్యకలాపాలలో మోడీ ప్రభుత్వం జోక్యం పెరిగిందన్నారు. తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం స్వతంత్ర సంస్థలను వాడుకోవడం, మతాన్ని రెచ్చగొట్టడం, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కోలదొయడం వంటి ప్రజా వ్యతిరేక చర్యలకు బిజెపి ప్రభుత్వం పాల్పడుతుందని పేర్కొన్నారు. ఈ చర్యలను తిప్పి కొట్టాలన్న, మన భవిష్యత్ తరాలను పరిరక్షించుకోవాలన్నా ఐక్య పోరాటాలను కుదురుతుంది చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం 29న జరగబోయే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను అత్యంత విజయవంతం చేయాల్సిన అవసరం అందరిపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, రైతు సంఘం నాయకులు బండి రమేష్, సిఐటియు జిల్లా నాయకులు బందారు యాకయ్య, భూక్య శ్రీనివాసరావు, త్రీ టౌన్ కన్వీనర్ ఎర్ర మల్లికార్జున్, త్రీ డౌన్ నాయకులు సోమనబోయిన వెంకటేశ్వర్లు, హెచ్ బుజ్జి, పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# 15వ రోజు హాజరైన 1070 మంది పురుష అభ్యర్థులు...



తుది పరిక్షలకు అర్హత సాధించిన 542 మంది అభ్యర్థులు..

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

పోలీస్ శాఖలోని వివిధ విభాగాల్లో స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్స్, కానిస్టేబుల్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా శనివారం జరిగిన దేహదారుఢ్య పరీక్షలకు 1070 మంది హజరైయ్యారని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. ఇందులో 542 మంది అభ్యర్థులు తుది పరిక్షలకు అర్హత సాధించారని తెలిపారు. ఈరోజు మొత్తం 1291 మంది అభ్యర్థులు హజరు కావాల్సివుండగా 1070 మంది హజరై ఈవెంట్లలో పాల్గొన్నారని తెలిపారు.

# కారేపల్లి బిఆర్ఎస్‌కి నూతన రథసారధులు

నియామక పత్రాన్ని అందజేసిన- ఎమ్మెల్యే రాములు నాయక్



కారేపల్లి డిసెంబర్24 (విజయం న్యూస్):

సింగరేణి మండలం బి ఆర్ఎస్ పార్టీ మండల నూతన అధ్యక్ష కార్యదర్శులుగా తొడతలగూడెం ఎంపీటీసీ పెద్ద బోయిన ఉమాశంకర్, భాగ్యనగర్ తండా మాజీ సర్పంచ్ ఇస్లావత్ బన్సీలాల్ ను వైరా శాసనసభ్యులు లావుడియా రాముల నాయక్ శనివారం ప్రకటించి, నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలుపుతు, పార్టీ బలోపేతం కోసం ఎమ్మెల్యే నాయకత్వంలో అహర్నిశలు పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, తోటకూరి పిచ్చయ్య, తుళ్లూరి బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీను, సొసైటీ డైరెక్టర్ లు అడ్డగోడ ఐలయ్య, దేగల ఉపేందర్, సర్పంచ్ బానోత్ కుమార్, నాయకులు అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై సీపీఐ పోరాటాం

- కార్యదర్శి బోళ్ల రామస్వామి



కారేపల్లి డిసెంబర్24 (విజయం న్యూస్): స్థానిక ప్రజాసమస్యలపై సీపీఐ ఆధ్వర్యంలో పోరాటాలకు నిర్వహించనున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి బోళ్ల రామస్వామి అన్నారు. శనివారం కారేపల్లిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఏజెండాగా పని చేయాలని కార్యకర్తలను కోరారు. సింగరేణి మండలంలో వనరుల వినియోగంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఈనెల 28న సీపీఐ 98వ అవిర్భావ దినోత్సవం ను మండలంలో వాడవాడలా నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల సీపీఐ సహాయ కార్యదర్శులు ఉంగరాల సుధాకర్, బట్టు సంగయ్య, నాయకులు చింతల హనుమంతు, చెరుకూరి నర్సయ్య, తురక మల్లేష్, సయ్యద్‌జాన్, అమ్మ. మర్ల వెంకటరెడ్డి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగురాలికి ట్రైసైకిల్ అందజేసిన ఎస్సై పీ.రామారావు



కారేపల్లి డిసెంబర్24 (విజయం న్యూస్):

కారేపల్లి మండలం మేకలతండాకు చెందిన దివ్యాంగురాలు మాలోత్ శ్రావణ సంధ్య కు చేతన ఫౌండేషన్ వితరణ చేసిన ట్రైసైకిల్‌ను కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు శనివారం అందజేశారు. పోలియో బాధితురాలైన శ్రావణ సంధ్య రెండు కాళ్ళు పని చేయవు, దైనందిన కార్యక్రమాలు చేసుకోవటానికి ఇబ్బందులు పడుతున్న ఆమె బాధలు తెలుసుకున్న కారేపల్లి ఎస్సై పీ.రామారావు చేతన ఫౌండేషన్ ఫౌండర్ రవి వెనిగళ్ల దృష్టికి తీసుకవెళ్ళారు. స్పందించిన ఫౌండేషన్ వారు సహకరించి ట్రైసైకిల్ ఇచ్చారు. దివ్యాంగురాలి స్థితిపై స్పందించిన ఎస్సై పీ.రామారావు, చైతన పౌండేషన్ వారిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు ఎస్‌కె.రషీద్, మనోహర్, సంతు లాల్, పోలీస్ సిబ్బంది శంకర్, కిరణ్, సీతారాములు, జర్నలిస్టు బాషా పాల్గొన్నారు.

# నామ అంటే అభివృద్ధి





- అండగా ఉండి కాపాడుకోవాలి
- నామ పేదల, కార్మిక పక్షపాతి
- పార్లమెంట్ లో అలుపెరగని పోరు
- అందరికీ ఆత్మబంధువు
- పార్లమెంట్ లో ఉన్నా జిల్లా గురించే నామ ఆలోచన
- 180 మంది ఆటో కార్మికులకు యూనిఫామ్ పంపిణీ కార్యక్రమంలో - రైతు బంధు జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు

**ఖమ్మం, డిసెంబర్ 24:**
తెలంగాణ అభివృద్ధి కోసం పార్లమెంట్లో అలుపెరగని పోరాటం చేస్తున్న ఎంపీ నామ నాగేశ్వరరావుకు మనమంతా అండగా ఉండి, కడుపులో పెట్టుకుని కాపాడుకోవాలని రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం బోనకల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ నేతృత్వంలో 180 మంది ఆటో కార్మికులకు యూనిఫాం ( ఖాకీ చొక్కాలు ) పంపిణీ చేసి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లిఖార్జునరావు అధ్యక్షన జరిగిన కార్యక్రమంలో నల్లమల మాట్లాడారు. ఎంపీ నామ కార్మిక పక్షపాతి అన్నారు. ఆయన అందరికీ ఆత్మ బంధువు అన్నారు. ప్రజలందరికీ ముఖ్యంగా రైతులు, కార్మికులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల వారి వెతలు గురించి నామ నిత్యం తాపత్రయపడు తుంటారని చెప్పారు. వారికి ఏదో మేలు చేయాలని కోరుకుంటారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆటో కార్మికులకు యూనిఫాం అందజేస్తూనే ఉన్నారని అన్నారు. ఆయన పార్లమెంట్లో ఉన్నా ఉమ్మడి జిల్లా ప్రజల గురించే ఆలోచిస్తుంటారని అన్నారు. పేదలకు ఎప్పుడూ అండగా ఉంటూ వారి సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నామాను కడుపులో పెట్టుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ఇటు ఎంపీగా అటు తన తండ్రి నామ ముత్తయ్య పేరుతో స్థాపించిన ట్రస్ట్ ద్వారా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఘనత ఎంపీ నామకే దక్కుతుందన్నారు. సొంత డబ్బులు ఖర్చు చేసి, మరీ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చరిత్ర నామాది అన్నారు. పేదలంటే ఆయనకు ఎంతో మక్కువ అన్నారు. ట్రస్ట్ నుంచి పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించారని, నేడు వారు ఉన్నత స్థానాల్లో ఉన్నారని అన్నారు. పలు గ్రామాల్లో మంచినీటి సమస్య పరిష్కారానికి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడంతో పాటు బోర్లు, ఇలా ఎన్నో చేశారని అన్నారు. ఆటో కార్మికులకు, హమాలీలకు అవసరమైన ఖాకీ చొక్కాలను ప్రత్యేకించి, తయారు చేయించి, ఉమ్మడి జిల్లాలో వేలాది మందికి పంపిణీ చేయడం జరిగిందన్నారు.క్రిస్మస్ సందర్భంగా ఆటో కార్మికులకు శుభాకాంక్షలు తెలిపి, మళ్లీ యూనిఫాం పంపిణీ చేయాలని చెప్పి ఇక్కడకు పంపారని నల్లమల తెలిపారు. సమస్య చెప్పగానే వెంటనే స్పందించి పరిష్కరించే మనస్తత్వం నామాది అన్నారు.అందుకు ఉదాహరణ సీఎం ఆర్ ఎఫ్ అన్నారు. దరఖాస్తు రాగానే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి, లేఖలు పెట్టి, సాయం సత్వర మంజూరుకు ఆయన చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు. ఆయన చేసిన కృషి ఫలితంగా నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సిమెంట్ రోడ్లతో గ్రామాలు సరి కొత్త రూపు సంతరించుకున్నాయని అన్నారు. అలాగే కేంద్రంతో పోరాడి, జిల్లాకు జాతీయ రహదారులు అంతర్గత రహదారుల అభి వృద్ధికి చేసిన, చేస్తున్న కృషి మాటల్లో చెప్పలేమన్నారు. తాజాగా ఖమ్మం – అశ్వారావుపేట గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారికి నంబంధించి ప్రజల ఇబ్బందులను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్ళి, పరిష్కారానికి కృషి చేసిన సంగతి తెలిసిందేనని నల్లమల పేర్కొన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన గురించి ఎన్నైనా చెప్పవచ్చని పేర్కొన్నారు. పార్లమెంట్లో పార్టీ నాయకునిగా తెలంగాణ కోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తూ గర్జిస్తున్నారని అన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఇతర విభజన హామీలు సాధన కోసం నిత్యం పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తున్న సంగతి మనందరికీ తెలిసిందేనని అన్నారు. అలాంటి నాయకుడి కోసం మనమంతా అండగా నిలబడి, రానున్న ఎన్నికల్లో మళ్ళీ గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని నల్లమల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లిఖార్జునరావు, పార్టీ మండల కార్యదర్శి మోదుగు నాగేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, నాయకులు తన్నీరు రవికుమార్, రావినూతల గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, పార్టీ కార్మిక విభాగం మండల అధ్యక్షులు బంధం నాగేశ్వరరావు తదితరులతో పాటు పెద్ద ఎత్తున ఆటో కార్మికులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

**- కూసుమంచి మండలంలోని 42 మృతుల కుటుంబాలకు అర్థిక చేయూతనందించిన ఎమ్మెల్యే సతిమణి**

**(కూసుమంచి-విజయంన్యూస్)**





మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని, వారికి కుటుంబ పెద్దగా ఎమ్మెల్యే చేయూతనందించి భరోసాను కల్పిస్తున్నామని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సతిమణి విజయమ్మ తెలిపారు. శనివారం కూసుమంచి మండలంలోని మొత్తం పలు గ్రామాల్లో పర్యటించిన ఆమె మొత్తం 42 మంది ఇటీవలే వివిధ కారణాలతో చనిపోగా ప్రతి కుటుంబానికి రూ. 10వేల చొప్పన మొత్తం రూ. 4,10,000లను ఆయా కుటుంబ బాధ్యులకు అందజేశారు. కూసుమంచి మండలం భగవాన్ తండా తేజావత్ దేవొజి, తుమ్మల తండా తేజావత్ ఉషా, రాజు తండా వాంకుడోత్ అచ్చుమ్మ, గుర్వాయిగూడెం తండా బాణోత్ ఈర్య, గుర్వాయిగూడెం పందిరి శ్రీనివాస్ రెడ్డి, కూసుమంచి షేక్ రసూల్, గోపె వెంకన్న,అర్వపల్లి పరుశురాం,గడ్డం బతుకమ్మ, పోచారం కంభం రామ నర్సమ్మ, ముత్యాలగూడెం నల్లమోతు శంకరయ్య, చింతల తండా ధరావత్ నాగేశ్వరావు తదితర కుటుంబాలకు అర్థిక చేయూతనందించారు. వారి కుటుంబాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్, జడ్పీటీసీ ఇంటూరి బేబి, మండల పార్టీ అధ్యక్షుడు వేముల వీరయ్య, మాజీ అధ్యక్షుడు చాట్ల పరుశురామ్, మండల మహిళ నాయకులు సర్పంచ్ మందడిపద్మా, మాజీ ఎంపీటీసీ వాకా సుధారాణి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వడ్తియా బాలక్రిష్ణ హాజరైయ్యారు.

## పోలీస్ పరీక్షల నిబంధనలు మార్చండి

**- ఖమ్మం ధర్నాచౌక్‌లో బి.ఎస్.పి నిరసన దీక్ష**

**(ఖమ్మం-విజయంన్యూస్)**




బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో ఖమ్మం ధర్నా చౌక్ నందు పోలీస్ కానిస్టేబుల్, ఎస్.ఐ. ఈవెంట్స్ లో ప్రభుత్వ నిబంధనలు మార్చాలని నిరసన దీక్ష చేశారు. ఈ దీక్షా కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బుర్ర ఉపేంద్ర సాహు మాట్లాడుతూ.. కానిస్టేబుల్, ఎస్. ఐ. ఈవెంట్స్ లో లాంగ్ జంప్ లో 4 మీ. లుగా రాష్ట్ర ప్రభుత్వం నిబంధన విధించిందని, ఇతర రాష్ట్రాలలో 3.5 – 3.8 మీ. మాత్రమే ఉన్నప్పటికి కావాలనే తెలంగాణలో మాత్రమే ఎందుకు 4 మీటర్లు నిబంధన తీసుకువచ్చారో అర్థం కావడం లేదన్నారు. షాట్ పుట్ లో కూడా ఇతర రాష్ట్రాలలో 5.6 మీ. ఉండగా తెలంగాణాలో మాత్రం 6 మీటర్లు ఎందుకు ఉందని, లైన్ టచ్ చేసిన వారిని ఎందుకు అనుమతించరు అని దుయ్యబట్టారు. అభ్యర్థుల ఎత్తు కొలిచే దగ్గర కూడా సాంకేతిక లోపాలతో నష్టపోతున్నారని ఎత్తుని మ్యాన్యువల్ గా కొలవాలని డిమాండ్ చేశారు. అభ్యర్థులను మానసికంగా కృంగిపోయేలా ప్రభుత్వ నిభందనలు ఉన్నాయని, వత్తిడి తట్టుకోలేక కొందరు గుండెపోటుతో అభ్యర్థులు మరణించడం భాధాకరమని అన్నారు. జిల్లా ఇంచార్జ్ కర్రి కష్ణ మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి నియంత్రత్వ పోకడలు మానుకొని అభ్యర్థుల జీవితాలతో ఆడుకోకుండా నిబంధనలు మర్చి పరీక్షలు నిర్వహించాలని అన్నారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థుల పక్షాన పోరాడడానికి బి. ఎస్. పి. సిద్ధంగా ఉన్నదని పేర్కొన్నారు. నిరసన దీక్ష అనంతరం జిల్లా నాయకులంతా కలెక్టర్ గారిని కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ఇంచార్జ్ కర్రి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు మిరియాల నాగరాజు, బి. ఉపేందర్, సి. హెచ్. చంద్రమోహన్, నాయకులు పల్లెపోగు విజయ్, మట్టే నాగేశ్వరరావు, షేక్ సుభాని, బచ్చలకూరి శ్రీకాంత్ స్వేరో, దారెల్లి రమేష్, దుంపల సాయి చరణ్, అంతోటి శివ, కొమ్ము పూలేయ్, సుదర్శన్, రాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్కకు ఘన స్వాగతం పలికిన దళిత కాంగ్రెస్ పార్టీ నాయకులు...

**- దళితులతో కలసి దప్పు కొట్టిన ఎమ్మెల్యే సీతక్క.**

**-కాంగ్రెస్ పార్టీ దళిత కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుగు ములుగు జిల్లా దళితుల ఆత్మీయ సమ్మేళన సభకు విచ్చేసిన ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క , రాష్ట్ర ఎస్.సి.సెల్ అధ్యక్షులు నగరిగరి ప్రీతం ..**



**తాడ్వాయి డిసెంబర్ 24 (విజయం న్యూస్):-**
గోవిందరావుపేట మండల పస్రా గ్రామంలో శనివారం పి.ఎస్.ఆర్.గార్డెన్స్ యందు ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్ గారి ఆధ్వర్యంలో దళిత కాంగ్రెస్ దళితుల ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని నిర్వహించగా ఇట్టి సమావేశానికి ముఖ్య అతిధులుగా ఏఐసీసీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి మరియు ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క విచ్చేసి డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క , రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు నగరిగరి ప్రీతం మాట్లాడుతూ దళిత కుటుంబాల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేసిందని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే ఆరోజున కాంగ్రెస్ పార్టీ ప్రపంచ విజ్ఞాన వంతుడు అయిన అంబేద్కర్ గారిని ప్రోత్సహించి దేశ న్యాయ శాఖ మంత్రిగా పదవులను ఇచ్చి అతి పెద్ద రాజ్యాంగాన్ని రాసే స్వేచ్చను ఇచ్చి అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేసిందని అన్నారు. అలాగే దేశంలో ఆర్థిక పంచవర్ష ప్రణాళికలు, సాగునీటి ఆయాకట్టలు, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ గృహ కల్పన, ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫీ, నష్టపోయిన పంటలకు నష్ట పరిహారం, పంట రుణాలు అందించి రైతులను, విద్యార్థులను, బడుగు బలహీన వర్గాలను ఆదుకున్నది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అలాగే ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ నోటిఫికేషన్లు వేయకుండా, రైతులకు రుణమాఫీ చేయకుండా, కొత్త పంట రుణాలు ఇవ్వకుండా, ఇంధన ధరలు పెంచి, నిత్యావసరాల ధరలు పెంచి ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నాయని అన్నారు. తెరాస ప్రభుత్వం కూడా దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని చెప్పి, దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని గద్దెను ఎక్కాడని అన్నారు. అలాగే వెంటనే కేసీఆర్ గారు దళితులకు ఇస్తానన్న హామీలు నెరవేర్చాలి అని అన్నారు. దళిత బంధు పథకం కూడా రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు అందించాలని అన్నారు. దేశంలో ఆర్థిక సంక్షోభం ఉన్నదని, రాష్ట్రంలో అక్కరకు రాని పథకాలు, నిర్దిష్ట పరిమితి లేని పథకాలతో రాష్ట్రం అప్పులకూబిలో చిక్కుకుపోయిందని అన్నారు. ఒక పక్క దేశాన్ని ఏకం చేయడానికి రాహుల్ గాంధీ గారు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర కొనసాగిస్తున్నాడని అన్నారు. దళితుల మీద గౌరవంతోనే కాంగ్రెస్ పార్టీ దేశానికి అధ్యక్షుడిగా మల్లిఖార్జున్ ఖర్గే దేశ అధ్యక్షుడిగా నియమించింది అని అన్నారు. దేశంలో మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలని, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేకూరాలంటే కాంగ్రెస్ రావాలని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే నెల జనవరి నుండి రేవంత్ రెడ్డి గారు రాష్ట్రంలో పాదయాత్ర నిర్వహిస్తున్నారని, ప్రజలందరి గుండెల్లో ఇంకా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథకాలు ఉన్నాయని అన్నారు. ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యంగా అందరూ పని చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, టీపీసీసీ అధికార ప్రతినిధి పుల్ల అనిల్ కుమార్, టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ పటేల్, టీపీసీసీ డెలిగేట్ సభ్యులు మల్లాది రాంరెడ్డి, ఎస్.సి.సెల్ రాష్ట్ర కన్వీనర్ దబ్బెట రమేష్, వర్షం అశోక్, బొడ్డు అనిల్ కుమార్, డాక్టర్ చేకూరి చిరంజీవి,ఎస్.సి.సెల్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు పెరుమల్ల రామకృష్ణ, నడికూడా వెంకట్, దండు రమేష్, గొల్లపెల్లి రంజిత్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి.ఆయుబ్ ఖాన్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జడ్పీటీసీ నామ కరం చంద్ గాంధీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇరుసవడ్ల వెంకన్న, బై రెడ్డి భగవాన్ రెడ్డి, ములుగు జిల్లా మండలాల అధ్యక్షులు ఎండి.చాంద్ పాషా, రసపుత్ సీతారాంనాయక్, బండి శ్రీనివాస్, జాలపు అనంత రెడ్డి, ఎండి. అఫ్సర్ పాషా, చిటమట రఘు, మైల జయరాం రెడ్డి, ఎస్.సి.సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధీకొండ కాంతారావు, ములుగు జిల్లా ఎస్.సి.సెల్ మండలాల అధ్యక్షులు పడిదల సాంబయ్య, మట్టేవాడ తిరుపతి, మైస ప్రభాకర్, వావిలాల రాంబాబు, సునార్కని రాంబాబు, కర్నే సత్యం, పల్లికొండ యాదగిరి, సహకార సంఘ అధ్యక్షులు పులి సంపత్, ఎంపీపీ జాడి సమ్మక్క- రాంబాబు, ఎంపీటీసీలు గోపిదాసు ఏడుకొండలు, పస్రా సర్పంచ్ ముద్దబోయిన రాము, గ్రామ అధ్యక్షుడు బద్దం లింగారెడ్డి, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, పాలడుగు వెంకటకృష్ణ, దేపాక కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన పొంగులేటి

**- జిల్లాలో ముమ్మరంగా పర్యటన**



**(ఖమ్మం-విజయంన్యూస్):**
బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లాలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలోని మల్లెపల్లి గ్రామం, నేలకొండపల్లి మండలంలో చెన్నారం, మండ్రాజుపల్లి, కొత్తూరు, నేలకొండపల్లి, కొత్తకొత్తూరు గ్రామాల్లో పర్యటించారు. అదేవిధంగా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలంలోని కట్టకూరు, లక్ష్మీపురం గ్రామాల్లో, ఖమ్మం నియోజకవర్గం ఖమ్మం నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఇటీవల మృతిచెందిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించారు. వివిధ ప్రమాదాల్లో గాయపడిన పలువురిని పరామర్శించి ఓదార్చారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సాయాలను కూడా అందజేశారు. అదేవిధంగా ఇటీవల వివాహం చేసుకున్న పలు నూతన జంటలను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.

# క్రీస్తు బోధనలు స్ఫూర్తిదాయకం

**- శాంతి సమాధానంతో జీవించాలి**


**- సహనం, క్షమాగుణం అలవర్చుకోవాలి.**

**- స్వరాష్ట్రంలో అన్ని మతాలకు సమాన గౌరవం**

**- క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు**

**- కరోనా వేళ జాగ్రత్తలు అవసరం**

**- బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ఖమ్మం డిసెంబర్ 24:**



ఏసుక్రీస్తు బోధనలు నేటి సభ్య సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకం.. ఆచరణీయం.. అద్భుతమైనవని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ఎంపీ నామ క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. జీసస్ చరిత్ర ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. క్రీస్తు బోధనలు ప్రపంచానికి ఆదర్శమన్నారు. ఏసు అంటేనే రక్షణ అని, అదే క్రిస్మస్ అన్నారు. సమాజ అభ్యున్నతికి ఆయన తెలిపిన పది ఆజ్ఞలను ఆచారిస్తే సమస్తం లోకకళ్యాణమే అవుతుందని నామ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సర్వ మతాల పట్ల సహనం, అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రపంచ శాంతి కోసం ఏసుక్రీస్తు ఎంతో త్యాగం చేశారన్నారు. ఏసు ఏదైతే చెప్పారో క్రైస్తవులు వాటిని ఆచరిస్తూ ముందుకు పోవాలని నామ అన్నారు. లోకాన్ని ఎంతగానో ప్రేమించిన క్రీస్తు మానవ కోటి రక్షణార్థం ప్రాణ త్యాగం చేసినట్లు బైబిల్ చెబుతుందన్నారు. క్రీసు చెప్పినట్లు ప్రతి ఒక్కరూ సహనం, శాంతి క్షమాగుణం, కరుణ అలవరుచు కోవాలన్నారు. కష్టాల్లో ఉన్నప్పుడు ఓర్పును కలిగి ఉండాలన్నారు. శాంతి, సహనం జీసస్ లోకానికి చూపిన పవిత్ర మార్గమన్నారు. ప్రజలంతా ప్రేమ, శాంతి, సమాధానంతో జీవించాలని సూచించారని అన్నారు. క్రీస్తు చూపిన ప్రేమను అందరికి పంచాలని నామ అన్నారు. స్వరాష్ట్రంలో కేసీఆర్ అన్ని మతాలకు సమ ప్రాధాన్యం కల్పిస్తున్నారని అన్నారు. క్రిస్మస్ సందర్భంగా క్రిస్మస్ కానుకలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. క్రైస్తవుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రత్యేకించి, కృషి చేస్తున్నారని అన్నారు. అన్ని మతాల వారిని గౌరవిస్తూ ప్రభుత్వపరంగా పండుగలను నిర్వహిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. క్రైస్తవులు తమ ఇళ్లను, చర్చిలను ఎంతో అందంగా అలంకరించుకోవడం సంతోషంగా ఉందన్నారు. రంగుల కాగితాలతో పెద్ద నక్షత్రాన్ని తయారు చేసి, ఇంటిపై వేలాడ దీసిన దృశ్యాలు, ఇళ్లల్లో క్రిస్మస్ ట్రీ అలంకరణలు చూపరులను ఆకర్షిస్తున్నాయని అన్నారు. క్రిస్మస్ పెద్ద సాంస్కృతిక వేడుక పండుగ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ ను గొప్పగా జరుపుకునే పండుగ అన్నారు. క్రీస్తు పుట్టిన ఈ శుభ దినాన కుటుంబాల్లో అందరికీ ఆరోగ్యం, ఆనందం కలుగజేయాలని కోరుకుంటున్నట్లు ఎంపీ నామ పేర్కొన్నారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పండుగను జరుపుకోవాలని నామ ఆకాంక్షించారు. పండుగ వేళ అంతా జాగ్రత్తగా ఉండాలన్నారు. రద్దీ ప్రాంతాల్లో మాస్క్ ధరించాలని నామ సూచించారు.

## క్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శి..కాటేపల్లి కిరణ్



**కల్లూరు డిసెంబర్24 (విజయం న్యూస్)**
శాంతికి,సమాజ సేవలకు, సమాన త్వానికి, ఆదర్శంగా ఉండే క్రైస్తవ భక్తులకు ప్రత్యేక క్రీస్తు జన్మదిన పండుగ శుభాకాంక్షలు తెలియ చేసిన ఖమ్మంజిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శి కాటేపల్లి కిరణ్.ఈ పండుగ భక్తి శ్రద్ధలతో,ఇరుగు పొరుగు వారిని ప్రేమించు కుంటు,సంతోషంగా గడపాలి,అందరికీ మం చి ఆర్థిక అభివృద్ధి కలగాలి అని,క్రీస్తును కోరుకున్నట్టు తన అభిప్రాయాన్ని విజయం న్యూస్ తో వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి




**ఏన్కూరు, డిసెంబర్ 24 (విజయం న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ వైరా నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు పమ్మి అశోక్ కోరారు. శనివారం ఏన్కూర్ లో జరిగిన యూత జోడో బూత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం వైరా నియోజకవర్గం రాష్ట్రం లోనే ప్రథమ స్థానంలో ఉండాలన్నారు. బిజెపి, టిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదులు జిల్లాల్లో యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు యాంద్రాతి సాయి, రోహిత్, శరత్, అంజన్, నరేష్, రాజా, వెంకట్, సాయి కృష్ణ, శివ, ఏసు, అఖిల్, రామరాజు, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# బంజారా ఐక్యతకు కృషి -దేవీలాల్ నాయక్




**ఏన్కూరు, డిసెంబర్ 24 (విజయం న్యూస్)**

గోర్ బంజారా విద్యావంతులను ప్రజా ప్రతినిధులను ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న జాతి బిడ్డలను ఏకతాటిపై తీసుకువచ్చి బంజారా ఐక్యతకు కృషి చేస్తానని గిరిజన జేఏసీ జిల్లా నాయకుడు భూక్యా దేవిలాల్ నాయక్ తెలిపారు. శనివారం ఏన్కూర్ లో ఆయన మాజీ ఎంపీపీ లతో కలిసి బంజారా సమ్మేళనం కరపత్రం విడుదల చేశారు. బంజారా జాతి ఐక్యత కోసం దేవిలాల్ నాయకత్వంలో జూలూరుపాడు మండల కేంద్రంలో సభను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. వచ్చేనెల 8న అక్కడే సభ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు సక్రు నాయక్, కిషన్ నాయక్, శోభన్ నాయక్, బాబూలాల్ ,బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# అధికార పార్టీ నాయకుల  భూకబ్జాలు తెగబడుతున్నారు...

## కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది డాక్టర్. శంకర్ నాయక్...




**మణుగూరు డిసెంబరు 24, (విజయం న్యూస్):**

పినపాక నియోజకవర్గం కేంద్రమైన మణుగూరులో అధికార బి ఆర్ ఎస్ పార్టీ కనుసనల్లోనే భూకబ్జాలు జరుగు తున్నాయని కాంగ్రెస్ పార్టీ వాటిని చూసి ఊరుకోమని టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ డాక్టర్ శంకర్ నాయక్ అన్నారు శనివారం తో గూడెం సమ్మక్క సారక్క ఆలయ ప్రాంగణంలోని శివం ఫంక్షన్ హాల్ లో సేవ్ కాంగ్రెస్ సమావేశం కాంగ్రెస్ మండల అధ్యక్షులు గురజాల గోపి అధ్యక్షతన  జరిగింది గుట్ట మల్లారంలో టిఆర్ఎస్ ప్రజాప్రతినిధి  నుండి ప్రభుత్వ భూమిని కాపాడమని చెప్పారు అర్హులైన ఇళ్ల స్థలాలు లేని పేదలకు పంచమని కోర్టు ప్రభుత్వ అధికారులకు ఆర్డర్ ఇచ్చిందన్నారు టిఆర్ఎస్ లో ఉద్యమకారులకు స్థానం లేదన్నారు భ్రష్టు పట్టిందన్నారు ఓటుకు నోటు విధానం ద్వారా అధికారంలోకి రావాలని కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోనే టీఆర్ఎస్ పనిచేస్తుందన్నారు టిఆర్ఎస్ పార్టీ ఊసరవెల్లి పార్టీగా పనిచేస్తుందన్నారు రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా భద్రాద్రి కొత్తగూడెంలో ఐదు స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందన్నారు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొడెం వీరయ్య బిజెపి నుండి వలస వచ్చిన చందా సంతోష్ మాటలు నమ్మొద్దు అన్నారు పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి జనవరి 2023 వరకు పాత కమిటీలు చాలా మందిలో ఉంటాయన్నారు కొత్త కమిటీలకు అవకాశాలు లేదన్నారు దీని ఆధారంగానే గురజాల గోపి మణుగూరు మండల అధ్యక్షులుగా కొనసాగుతున్నారు అన్నారు ప్రస్తుతం ఉన్న కమిటీలు చెల్లవన్నారు పినపాక నియోజకవర్గం లో ప్రస్తుత సభ్యులు రేగా కాంతారావు ఓడిపోతారని కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు ఈ సమావేశంలో పాల్వంచ కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లే పోగు రాంబాబు బూర్గంపాడు మండల అధ్యక్షులు పూల పెల్లి సుధాకర్ రెడ్డి ములకలపల్లి మండల అధ్యక్షులు పేటేటి నరసింహారావు అశ్వరావుపేట అధ్యక్షులు చెన్నకేశవరావు ఉసిల్ల భరత్ అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# నూతన బజాజ్ పల్సర్ పి150 ఆవిష్కరణ

## ప్రారంభించిన ఎంపీపీ దొడ్డ






**తల్లాడ డిసెంబర్ 25 విజయం న్యూస్:**

తల్లాడ మండలం కేంద్రంలోని స్థానిక వెంకట్ రమణ బజాజ్ షోరూం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బజాజ్ వారిచే నూతనంగా మార్కెట్లోకి ప్రవేశపెట్టిన పల్సర్ పి150 ద్విచక్ర వాహనాన్ని తల్లాడ మండల ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ అత్యధికంగా అమ్మకాలు జరగాలని అభిలాషించారు. అనంతరం వెంకటరమణ బజాజ్ తల్లాడ బ్రాంచ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఐనాల రాజీవ్ మాట్లాడుతూ నూతన సంవత్సర సందర్భంగా బజాజ్ పల్సర్ పి150 బైక్ ను యువతను దృష్టిలో పెట్టుకొని తయారు చేశారని ద్విచక్ర వాహనదారులు దృష్టిలో కొత్త ఫీచర్స్ తో అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. పాత మోడల్స్ కంటే కొత్త తరాన్ని దృష్టిలో పెట్టుకొని మరింత అడ్వాన్స్ సిస్టంతో రూపొందించారని తెలిపారు. మోటార్ సైకిల్ నడిపి ప్రతి ఒక్కరు ఎలిమెంట్ ధరించి బైకు నడపాలని హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని తెలిపారు. అనంతరం సిబ్బందికి స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ బ్రాంచ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఐనాల రాజీవ్, టు వీలర్ ఇంచార్జ్ రాకేష్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు వరపర్ల ఉదయ్, మెకానిక్ సోదరులు బ్రాంచ్ సిబ్బంది కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర

## అన్నదానాన్ని ప్రారంభించిన  ఎమ్మెల్యే సండ్ర.



**తల్లాడ డిసెంబర్ 25 విజయం న్యూస్:**

తల్లడలోని ఫ్రూట్స్ చాంబర్ ప్రాంగణంలో అయ్యప్ప స్వాముల పీఠం వద్ద అయ్యప్ప స్వాముల దీక్షామాలను ధరించి దీక్షను పూర్తి చేసుకుని అత్యంత వైభవోపేతంగా జరిగిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు.

# 27 వాహనాలపై చలాన్లు




**ఏన్కూర్, డిసెంబర్ 24 (విజయం న్యూస్)**

వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకపోవడం, నెంబర్లు సరిగా లేని వాహనాలపై ఎస్సై సాయికుమార్ చలాన్లు ని విధించి కేసు నమోదు చేశారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా శనివారం ఎస్సై నెంబర్ ప్లేట్లు లేని నెంబర్లు సరిగా లేని 27 వాహనాలపై చలానాన్ని విధించారు. నెంబర్ ప్లేట్లు పెట్టేంత వరకు స్పెషల్ డ్రైవ్ ఉంటుందని దీన్ని వాహనదారులు గమనించాలని ఎస్సై సాయికుమార్ కోరారు.

vijayam_daily vijayam_telugu vijayam_news విజయం

# ఖమ్మం సభ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం....

**మణుగూరు, డిసెంబరు 24 (విజయం న్యూస్):**



ఖమ్మంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు నిర్వహించిన భారీ బహిరంగ సభ తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించ నున్నదని టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొట్ల రంగారావు అన్నారు. ఆదివారం కుడితిపూడి వెంకటేశ్వరరావు గృహంలో పినపాక నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. ఖమ్మం సభకు తరలివచ్చిన పినపాక నియోజకవర్గం, మరియు మణుగూరు మండల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ లేదనే వారికి ఇది ఒక సంకేతం అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఖమ్మం సభ కీలక పాత్ర పోషిస్తుందన్నారు రానున్న కాలంలో ప్రభుత్వం ఏర్పాటుకు తెలుగుదేశం పార్టీ కిలక భూమిక పోషిస్తుందన్నారు. పినపాక నియోజకవర్గం లో టిడిపి గెలవడం ఖాయం అన్నారు చంద్రబాబు నాయుడు సభను చూసిన టిఆర్ఎస్ నాయకులకు వెన్నులో వణుకు పుట్టిందన్నారు. అందుకే టిఆర్ఎస్ నాయకులు చంద్రబాబు నాయుడుని విమర్శిస్తున్నారన్నారు ఖమ్మం సభ స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పనిచేయలన్నారు తెలుగుదేశం పార్టీని గెలిపించాలన్నారు ఈ సమావేశంలో వట్టం నారాయణ దొర వాసిరెడ్డి చలపతిరావు మణుగూరు మండల అధ్యక్షులు దొడ్డి కృష్ణ బూర్గంపాడు అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు కేతినేని హరి పోషం అశోక్ ఎస్.కె అబ్దుల్లా ఎస్.కె గఫూర్ చంద్రమోహన్ పాల్గొన్నారు.

# బీజేపీ విధానం..ప్రభుత్వ ఆస్తుల అమ్మకం

**- కార్పొరేట్లకు, మతోన్మాదులకు తొత్తు - విదేశీ, స్వదేశీ పెట్టుబడిదారుల కోసం ఓ స్కీం**

**- 'నేషనల్ మానిటైజేషన్ పైపులైన్' పేరుతో దోపిడీ - కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఏప్రిల్ 5న ఢిల్లీ ముట్టడి**

**- 29న వ్యకాస బహిరంగసభకు వేలాదిగా తరలాలి.. - సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు**

**( ఖమ్మం ప్రతినిధి-విజయంన్యూస్)**



కార్పొరేట్లు, మతోన్మాదులకు తొత్తుగా.. ప్రభుత్వ ఆస్తుల అమ్మకమే ధ్యేయంగా బిజెపి పాలన సాగుతోందని సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు ఎం. సాయిబాబు పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలపై పన్నుల భారం వేస్తూ.. పెట్టుబడిదారులకు రూ. 10 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసిందన్నారు. స్థానిక సుందరయ్య భవన్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ రంగంలో ఉన్న మౌలిక వసతులు అన్నింటినీ విదేశీ, స్వదేశీ పెట్టుబడిదారులకు 'నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్' స్కీం పేరుతో కట్టబెడుతున్నారని ఆరోపించారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని దెబ్బతీస్తూ... ప్రతిపక్షాలు, బీజేపేతర రాష్ట్ర ప్రభుత్వాలు, చివరకు జర్నలిస్టులపైనా సిబిఐ, ఈడీలతో దాడులు చేయిస్తోందని తెలిపారు. దేశంలో 256 ప్రభుత్వ రంగ సంస్థలు లాభాలతో నడుస్తున్నా వాటిని ప్రైవేటీకరించేందుకు పూనుకుందన్నారు. 40 కోట్ల మంది పాలసీదారులు ఉన్న ఎల్ఐసి అనే సంస్థలో లక్ష కోట్ల వాటాలను బిజెపి ప్రభుత్వం అమ్మేసిందన్నారు. దేశంలో నిత్యావసర వస్తువులు ధరలు పెంచుతూ.. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. శ్రామిక ప్రజానీకానికి సంబంధించిన ఏ విషయం కూడా బిజెపి ప్రభుత్వానికి పట్టడం లేదు. వ్యవసాయచట్టాలు, లేబర్ కోడ్ లు, విద్యుత్ చట్టాలు వంటివి దేశప్రయోజనాలకు ప్రమాదకరంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న ఢిల్లీ ముట్టడికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. జనవరిలో ప్రతి ఇంటికీ వెళ్లి బీజేపీ మతోన్మాదం, కార్పొరేట్ విధానాల గురించి వివరిస్తామన్నారు. బిజెపి పై పోరాటం విషయంలో బీఆర్ఎస్ ద్వంద్వ వైఖరి సరికాదన్నారు. ఈ పోరాటం విధానాల పరంగా ఉండాలని అన్నారు. బిజెపి పై పోరాడే విషయంలో కేరళను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని 73 షెడ్యూల్ పరిశ్రమల్లో కోటి మందికి పైగా కార్మికులు పనిచేస్తుండగా 8 ఏళ్లుగా వారికి ఎటువంటి వేతన పెంపుదల లేదన్నారు. వ్యవసాయ కార్మికులు, సన్నా చిన్నకారు రైతాంగం, కౌలు రైతుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని నిర్లక్ష్యం చేస్తుందని దుయ్యబట్టారు. పొట్ రైతుల పట్టాల విషయంలోనూ జాప్యం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించకుండా బిజెపి పై పోరాటం అర్థం లేనిదన్నారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటీకరణకు వ్యతిరేకంగా నిలబడిందన్నారు. ఆ రాష్ట్రంలో రోజువారి కూలీ రూ. 830 చొప్పున చెల్లిస్తూ ప్రజల జీవన ప్రమాణాల పెంపుదలకు దోహదపడుతుందన్నారు. ఇవేవీ లేకుండా తెలంగాణ ప్రభుత్వం సమస్యలపై పోరాడుతున్న సంఘాలు, కార్మికులను అణచివేస్తుండటం సరికాదన్నారు. అటు కేంద్రం కూడా రాష్ట్ర విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 29న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభకు వేలసంఖ్యలో కార్మికులు తరలాల్సిందిగా సాయిబాబు పిలుపునిచ్చారు. ఈ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఇటీవల సీఐటీయూ రాష్ట్ర నాల్గో మహాసభలు సిద్దిపేట జిల్లాలో నిర్వహించినట్లు యూనియన్ జిల్లా కార్యదర్శి కల్యాణం వెంకటేశ్వర్లరావు చెప్పారు. ఈ మహాసభలలో 34 తీర్మానాలు చేశామన్నారు. గ్రానైట్ పరిశ్రమను షెడ్యూల్డ్ ఇండస్ట్రీస్ లో చేర్చాలని తీర్మానించినట్లు తెలిపారు. జనవరి 8న హైదరాబాదులో రైతు సదస్సు, జనవరి 3న ఖమ్మం నుంచి రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ జాతాను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీలో జిల్లా నుంచి 11 మందికి చోటు లభించిందన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కళ్యాణం వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులుగా తుమ్మ విష్ణువర్ధన్, యర్రా శ్రీకాంత్, మూదాం శ్రీను, సిహెచ్ విఠల్, శీలం నర్సింహారావు, పి.రమ్య, బి.కోటేశ్వరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పెరుమాళ్ళపల్లి మోహన్ రావు, వై.విక్రమ్, జె. మంగమ్మ ఎన్నికయ్యారన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు తుమ్మా విష్ణువర్ధన్, ఉపాధ్యక్షులు యర్రా శ్రీకాంత్, వై. విక్రమ్, సహాయ కార్యదర్శి ఉపేందర్, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పి.రమ్య, ఎం.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన శక్తి పాలేరు నియోజకవర్గ యువజన అధ్యక్షుడిగా కిషోర్

**- నియామక పత్రాన్ని అందించిన రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్**

**(కూసుమంచి-విజయంన్యూస్)**



పాలేరు నియోజకవర్గ గిరిజన శక్తి యువ జన విభాగం అధ్యక్షుడిగా కూసుమంచి మండలం ఎర్రగడ్డ తండా గ్రామానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి బానోత్ కిషోర్ నాయక్ నియమితులైయ్యారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర అధ్యక్షులు కొర్రశరత్ నాయక్ సూచనల మేరకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు జర్పులశ్రీనివాస్ నాయక్ నియమిస్తూ నియామక పత్రాన్ని అందించారు. కిషోర్ నాయక్ మాట్లాడుతూ గిరిజన జాతికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని వారికి కృషి చేస్తానని,గిరిజన ప్రజ లకు సేవ చేస్తానని అన్నారు. గిరిజన ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకుంటానని, గిరిజన ప్రజలకు వచ్చేటటువంటి అవకాశాలను అందిపుచ్చటంలో సహాయపడతానని, నాపై నమ్మకం ఉంచి నాకు పదవి కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు శరత్ నాయక్, జిల్లా అధ్యక్షుడు జర్పుల శ్రీనివాస్ నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మోదుగు గోపయ్యకు నివాళ్లు అర్పించిన ఎమ్మెల్యే సండ్ర



**ఖమ్మం(సత్తుపల్లి), డిసెంబర్ 24(విజయంన్యూస్)**

సత్తుపల్లి మండలం, యాతాలకుంట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, కిష్టారం సొసైటీ వైస్ చైర్మన్ మోదుగు పుల్లారావు తండ్రి మోదుగు గోపయ్య ఇటీవల మరణించగా ఆయన చిత్రపటానికి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పుష్పాంజలు ఘటించి నివాళు లర్పించారు. మోదుగు పుల్లారావును పరామర్శించి మృతి పట్ల వారి ప్రగాఢ సానుభూతినివ్యక్తం చేస్తూ మనోధైర్యాన్ని తెలిపారు. వీరితోపాటు ఆత్మ కమిటీ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, జడ్పిటిసి కూసంపూడి రామారావు, మండల బిఆర్ఎస్ నాయకులు దొడ్డ శంకరరావు , పాలకుర్తి రాజు, మండలపు ప్రభాకర్, గ్రామ నాయకులు, వెన్నపూస శ్రీనివాసరెడ్డి, మోదుగు లక్ష్మీనారాయణ, రాయల గాంధీ, గదిపర్తి రంగారావు,మిరియాల నాగేశ్వరరావు, నారపోగు సుధాకర్, నరపొగు రమేష్, బైముతకల చెన్నకేశవలు తదితులున్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను..

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దారం గోవిందరెడ్డి.**

**(భద్రాద్రికొత్తగూడెం(చంద్రుగొండ)-విజయంన్యూస్)**



చంద్రుగొండ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేస్తానని నూతనంగా ఎంపికైన పార్టీ మండల అధ్యక్షులు దారం గోవిందరెడ్డి తెలిపారు. శనివారం చంద్రుగొండలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీ అధిష్టానం తనను గుర్తించి పదవి ఇచ్చేందుకు సహకరించిన డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య, టీపిసిసి రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భ ట్టి విక్రమార్క, జడ్పిటిసి కొనకండ్ల వెంకటరెడ్డి, మండల సీనియర్ లీడర్లులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలకు అన్ని సమయాలలో అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. చంద్రుగొండలో పార్టీలో ఎ టువంటి వర్గ విభేదాలు లేవని, అందరం కలిసి పని చేస్తామని అన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ టికెట్ పై పోటీ చేసే అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల నాయకులు వీసం ప్రభాకర్, బడుగు శంకర్, యువజన నాయకులు కిషన్ గౌడ్, వేముల కోటి, రామిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు...

# క్రిస్మస్ కోసం భారీ ఏర్పాట్లు

## తెలంగాణ ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు

మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



క్రిస్మస్ పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. మానవత్వాన్నిచాటే ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచాన్ని ఎంతగానో ప్రభావితం చేశాయని మంత్రి పేర్కొన్నారు. క్షమాగుణం, శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవనగమనం, నేటికీ అందరికీ ఆచరణీయమని మంత్రి అన్నారు. ఈ క్రిస్మస్ పండుగతో ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, ఐశ్వర్యం సిద్ధించాలని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆకాంక్షాంచారు.

## క్రైస్తవులు పండుగను సంతోషంగా జరుపుకోవాలి

భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ అనుదీప్



జిల్లా కలెక్టర్ అనుదీప్ జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఒక ప్రకటన జారీ చేసారు. క్రైస్తవులు పండుగను సంతోషంగా, ఆనందంగా జరుపకోవాలని అన్నారు. త్యాగం, ప్రేమ యొక్క గొప్పతనాన్ని ఏసుక్రీస్తు తన బోధనలు ద్వారా మానవాళికి తెలియచేసారని చెప్పారు. క్రీస్తు అనుసరించిన మార్గం ఎంతో ఆదర్శమని ఆయన చెప్పారు.

## అన్ని మతాలను గౌరవించే ప్రభుత్వమే సీఎం కేసీఆర్ ప్రభుత్వం

ఎమ్మెల్సీ తాతామధు



క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వంలో అన్ని మతాల పండగలను గౌరవంగా గౌరవిస్తూ అధికారింగా నిర్వహిస్తున్న ఘనత కేవలం కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. మానవత్వాన్నిచాటే ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచాన్ని ఎంతగానో ప్రభావితం చేశాయని వారు తెలిపారు. క్షమాగుణం, శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవనగమనం, నేటికీ అందరికీ ఆచరణీయమని, ఈ క్రిస్మస్ పండుగతో ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, ఐశ్వర్యం సిద్ధించాలని ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆకాంక్షించారు.

## ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు

:సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క



మధిర నియోజకవర్గ ప్రజలందరికీ శాసనసభ్యులు సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు చూపిన మార్గం సర్వమానవాళికి ఆచరణీయమని అన్నారు.క్రీస్తు దయ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.క్రీస్తు దయతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.

## సంతోషంగా క్రిస్మస్ జరుపుకోవాలి

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



జిల్లా ప్రజలందరికీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళదుర్గాప్రసాద్ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.యేసుక్రీస్తు పుట్టిన క్రీస్తు చూపిన మార్గం సర్వమానవాళికి ఆచరణీయమని అన్నారు.క్రీస్తు దయ జిల్లా ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.క్రీస్తు దయతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, కోరారు.

## ప్రజలందరూ సుఖసంతోషాలతో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలి

మాజీ ఎంపీ పొంగులేటి



రాష్ట్ర ప్రజలందరికి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలందరికి, ముఖ్యంగా క్రైస్తవులందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు. ప్రజలందరు క్రిస్మస్ వేడుకలను సుఖసంతోషాలతో జరుపు కోవాలి. నిండునూరేళ్ల పాటు ప్రజలందరు చల్లగా ఉండే విధంగా, ఆయురారోగ్యాలతో జీవించే విధంగా ఆయేసు క్రీస్తూ ఆశీర్వదించాలని కోరారు.

# రోడ్లన్ని పాడైతున్నయ్.. బండ్లు ఆపూర్రి..

**-మట్టి తొలకాలను అడ్డుకున్న దుబ్బతండా వాసులు**

**-గంటల తరబడి నిలిచిన టిప్పర్లు.. రోడ్డు నిర్మాణం చేస్తామని హామినిచ్చిన అధికారులు**



(కూసుమంచి-విజయంన్యూస్)

బండెనక బండికట్టి పదహార్లు బండ్లు కట్టి అన్నట్లుగా ఒక్కటి కాదు.. రెండు కాదు.. పదుల సంఖ్యలో టిప్పర్లు.. కండ్లు మూసి తెరిచే లోగా టిప్పరు తరువాత టిప్పరు మట్టి రవాణా చేస్తున్నాయి. దీంతో రహదారులన్ని గుంతలు పడి ప్రయాణమే నరకంగా మారింది. దీంతో అగ్రహించిన తండా వాసులు రోడ్డుపై కంప వేసి మట్టి తొలకాలను అడ్డుకున్నారు. సుమారు ఐదుగంటల పాటు మట్టి తొలకాలను అడ్డుకోవడంతో పదుల సంఖ్యలో టిప్పర్లు నిలిచిపోయాయి. కాగా సమాచారం అందుకున్న అధికారులు అక్కడకు చేరి రోడ్డు నిర్మాణం చేస్తామని హామినిచ్చినట్లు తెలుస్తోంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఖమ్మం-సూర్యపేట జాతీయ రహదారి నిర్మాణ పనులకు మట్టి అవసరం ఉండగా కూసుమంచి మండలంలోని ఎర్రగడ్డతండా, కొత్తూరు, సూర్యపేట జిల్లా తుమ్మగూడెం సమీపంలోని పలు ప్రాంతాల్లో మట్టిని జాతీయ రహదారి నిర్మాణానికి మట్టిని కొనుగోలు చేశారు. అక్కడ నుంచి ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు వద్ద జరుగుతున్న జాతీయ రహధారి నిర్మాణ పనులకు మట్టిని టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. అయితే ఒక్కటి కాదు, రెండు కాదు పదుల సంఖ్యలో టిప్పర్లు కూసుమంచి, పాలేరు, నర్సింహులగూడెం, దుబ్బతండా, ఎర్రగడ్డతండా మీదగా మట్టిని రవాణా చేస్తుండటంతో పాత రోడ్డు మొత్తం ద్వంసమైంది. పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ఆగ్రామాలకు చెందిన ప్రజలు, గిరిజనులు రాకపోకలు చేసేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. చికటి పడిందంటే గుంతల్లో మోటర్ సైకిళ్లు, ఆటోలు కిందపడిపోతున్నట్లు తండా వాసులు చెబుతున్నారు. దీంతో ఆగ్రహించిన దుబ్బతండా వాసులు శనివారం నర్సింహులగూడెం-తుమ్మగూడెం రోడ్డుపై కంపవేసి, ట్రాక్టర్లను పెట్టి నిరసన చేశారు. మాకు రోడ్డు నిర్మాణం చేసిన తరువాతనే మట్టి తొలుకోవాలని ఆందోళన చేశారు. సుమారు 5గంటల పాటు రోడ్డుపై బెటాయించడంతో పదుల సంఖ్యలో టిప్పర్లు



మట్టిలోడుతో నిలిచిపోయాయి. కాగా సమాచారం తెలుసుకున్న జాతీయ రహదారి నిర్మాణ పనులకు సంబంధించిన సూపరవైజర్ అక్కడకు వచ్చి ఆదివారం మధ్యాహ్నం నాటికి బీటీ రోడ్డు పనులు ప్రారంభిస్తామని హామినిచ్చారు. దీంతో గిరిజనులు వాహనాలను వదిలేసి ఆందోళనను విరమించారు. ఆదివారం మధ్యాహ్నం నాటికి రోడ్డు ప్రారంభించకపోతే మళ్లి అడ్డుకుంటామని గిరిజనులు చెబుతున్నారు.

